తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
08 ఏప్రిల్ 2024
పేజీలు : 08





## ఇష్టారాజ్యంగా
# ఇసుక మాఫియా

- యథేచ్చగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందా
- భూగర్భ జలాలు అడుగంటుతున్న అక్రమ ఇసుక రవాణా దందా ఆగట్లేదు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు 4లో..

**కృష్ణ ఏప్రిల్ 07 (జనం సాక్షి)**
మండలం పరిధిలోని టైరోడ్ నుండి మురహరిదొడ్డికు మధ్య కృష్ణ నది నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న గుడేబల్లూర్ గ్రామానికి చెందిన ఐదు ట్రాక్టర్లు మరియు మురహరిదొడ్డి గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్‌లతో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారంటూ అటువంటి సమయంలో పోలీసులు పక్కడ్బందీగా తనిఖీలు చేసి ఎందుకు పట్టుకోవట్లేదని కొందరు గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు వాపోతున్నారు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న ఇసుక ఆక్రమణ రవాణా తగ్గడం లేదు. రాత్రింబవళ్లు తేడా లేకుండా అడ్డగోలుగా రవాణా చేస్తున్నారు.

# సంచార జాతుల వృద్దులకు రెడ్ క్రాస్ వైద్య సేవలు



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 07(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనకాల ప్రాంతంలో ఉన్న సంచార జాతుల వృద్దులకు సంచార వైద్య సేవలు అందించడం జరిగింది. జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ, సంచార జాతుల వృద్దులకు నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య శిభిరం నిర్వహించారు. 4

# ఉత్సాహంగా ఎద్దుల బండి గిరక పోటీలు



**మక్తల్, ఏప్రిల్7(జనంసాక్షి )**
ఉగాది పర్వదినం ఉత్సవాలను పురస్కరించుకొని మక్తల్ మండలంలోని చిన్న గొప్లపూర్ గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎద్దుల బండి గిరుక పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ముస్లాయిపల్లి ఎంపిటిసి సభ్యులు పారేవుల ఆశిరెడ్డి ఎద్దుల బండి గిరక పోటీలను టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దుల బండి గిరుక పోటీలు అనేవి రైతుల పండుగగా కీర్తించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ కృష్ణయ్య శెట్టి, నాయకులు రవి కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, రమేష్, చిన్న నర్సింహులు, పెద్ద నర్సింహులు, జగదీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణ మన జీవితంలో
# భాగం కావాలి..!



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ధర్మ పరిరక్షణ మన జీవితంలో భాగం కావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణులకు సాంప్రదాయ ఉత్తరీయాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే మనలను కాపాడుతుందని ఆయన అన్నారు. అనంతరం బ్రహ్మణులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, వేద ఆశీర్వాదము అందించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మంచిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధి నీలం మధు

**తూప్రాన్ ఏప్రిల్ 6(జనం సాక్షి):**
తూప్రాన్ పట్టణంలోని జామా మసీదులో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధి నీలం మధు మాజీ ఎమ్మెల్యే తుంకుట నర్సారెడ్డిలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ పాండురంగడి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**రాయికోడ్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

రాయికోడ్‌లో శ్రీరుక్మిణి పాండురంగడి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్చకులు శ్రీరుక్మిణిపాండురంగడికి పూజాకార్యక్రమాలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. వాహనంలో ఉత్సవ విగ్రహాలను ఉంచి, డప్పుచప్పుళ్ల మధ్య పిల్లలు, పెద్దలు, యువకులు నృత్యాలు చేస్తూ,భజన చేసుకుంటూ మహిళలు నిండు కలశలను ఎత్తుకుని పురవిధులగుండా వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను కలశలలోని జలాలతో అభిషేకం చేసి,పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా హారతిని ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ మండల మహిళలు తదితరులు పాల్గొన్నారు




## జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎల్లుపేట రాజు

**టేక్మాల్ ఏప్రిల్ 7 జనం సాక్షి:**

బిజెపి మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎల్లుపేట రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ప్రెసిడెంట్, టేక్మాల్ మండల అధ్యక్షుడు నవీన్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, యువ మోర్చా అధ్యక్షులు పవన్ కుమార్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సేనాపతి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల సస్పెన్షన్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పార్టీ క్రమ శిక్షణను ఉల్లంఘించిన పలు వార్డులకు చెందిన కౌన్సిలర్లను ఆదివారం బిఆరెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ బిఅరెస్ పార్టీ నుండి నలుగురు కౌన్సిలర్లను సస్పెండ్ చేస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని (1) 28వ వార్డు కౌన్సిలర్ మంజుల గోపాల్, (2) 12వ వార్డు కౌన్సిలర్ అలివేలు గోపాల్, (3). 5వ వార్డు కౌన్సిలర్ మేగావత్ శాంతి రమేష్ నాయక్, (4) 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మలను పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన క్రింద సస్పెండ్ చేశారని తెలిపారు.

# రంజాన్ మాసం పవిత్రమైనది

- **ఈ మాసంలో నిష్ఠతో మెలిగిన వారికి స్వర్గ లోకం ప్రాప్తిస్తుంది**
- **రంజాన్ మాసం లో కోరుకున్న కోరికలు అల్లా తీరుస్తాడు. షబ్ ఏ ఖదర్ లో మౌలానా**

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 07(జనం సాక్షి):**

రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని మౌలానా మహమ్మద్ రెహమాన్ అన్సారి ఖాదిరి అన్నారు. శనివారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జామియా మస్జిద్ నిర్వహించిన షబ్ ఏ ఖదర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక బోధన చేశారు. అల్లా ముస్లింలకు స్వర్గలోక ప్రాప్తి కలిగే విధంగా ఈ నెలలో ఆధ్యాత్మిక చింతనతో మెలిగితే మానవునికి అంతటి సువర్ణ అవకాశాన్ని కల్పిస్తానని ఖురాన్ లో



చెప్పడం జరిగిందన్నారు. ఇంతటి పవిత్రమైన రంజాన్ మాసంలో అల్లా చెప్పిన విధంగా నడుచుకున్నవారు దేవుడికి దగ్గర అవుతారని తద్వారా స్వర్గలో కం ప్రాప్తిస్తుందన్నారు. భూమిపై ఉన్నంతకాలం ఏ లోటు రాకుండా సమాజంలో మీ బాగోగులు చూసుకుంటానని అల్లా ఖురాన్ లో చెబుతున్నాడు అన్నారు. నిష్టతో రోజా, జకాత్, ఫిత్రా, నమాజ్ నిబంధనలు పాటిస్తే అల్లా అనుగ్రహం భక్తులపై ఉంటుందన్నారు. ఈ నెలలో పేదలకు దాన ధర్మాలు చేయడం అన్నదానం చేయడం కచ్చితంగా అమలు చేస్తూ ఈ మాసం యొక్క పవిత్రతను పొందాలని ఆయన సూచించారు. తమ వద్ద ఉన్న బంగారం,స్తిరాస్తులపై ఖురాన్ లో చూపిన విధంగా జకాత్ ద్వారా పేదలకు దాన ధర్మాలు చేయాలని ఆయన సూచించారు. షబ్ ఏ ఖదర్ రోజు రాత్రి చేసే నమాజ్ ఇతర ధార్మిక కార్యక్రమాలతో అల్లా అనుగ్రహం పొందుతారన్నారు. ఈ రాత్రికి అల్లా తమ దూతలను భూమిపైకి పంపుతాడని తాను మొదటి ఆకాశంలో భక్తుల విన్నపాలను వినడానికి సమీపంగా వస్తాడని ఆయన వివరించారు. ఈ రాత్రికి భక్తులు కోరిన కోరికలు తీర్చడానికి అల్లా ముందుకు వస్తాడన్నారు. ఇలాంటి పవిత్రమైన రోజు భక్తితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ బాధ్యులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరురా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొల్చారం ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

కొల్చారం మండలంలోని రంగంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో రంగంపేట, తుక్కాపూర్ ,పైతర ,కోనాపూర్ మందాపూర్ గ్రామాలలో సహకార సంఘం సీఈవో నవీన్ సిబ్బంది బీరప్ప దుర్గేష్ సిద్దు బిక్షపతి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులను ఉద్దేశించి సహకార సంఘం సీఈవో నవీన్ మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ .2203, బి గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2183 చెల్లించాడు అన్నట్లు తెలిపారు. రైతులు 17 శాతం తేమ ఉన్న తాలులేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు కొంగోడు సహకార సంఘం ఆధ్వర్యంలో సీఈవో సాయి రెడ్డి కొంగోడు నాయిని జిలాల్పూర్ గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొల్చారం సీఈఓ కృష్ణ ,కొల్చారం, అప్పాజీపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించారు . వరిగుంతం సీఈవో రాములు ఆధ్వర్యంలో వరిగుంతం, సీతారాం తండా,



వరిగుంతం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో రైతులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 07 (జనంసాక్షి)**

వనపర్తి బిఅరెస్ నాయకులు పెద్దముక్కల.రవి కూతుర్ల పుట్టచీర కార్యక్రమం స్థానిక ఆర్‌జి గార్డెన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమస్త్రలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట మార్కు ఫేడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఉంగ్లమ్ తిరుమల్, నీలస్వామీ, ప్రేమ్ కుమార్, ఎర్ర శ్రీను ఉన్నారు.

# మెరుగైన జీవితం అలవరుచుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



ప్రజలు మెరుగైన జీవితాన్ని అలవర్చుకోవాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాస్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట ప్రభుత్వ హాస్పిటల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సాధికారత కార్యదర్శి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న జరుపుకొంటారు. 1948న ఏర్పాటైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి బాలాజీ రావు, పావని, నరడింహారావు మరియు హాస్పిటల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# లక్షిపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

- అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు
- ఆదర్శంగా నిలుస్తున్న లక్ష్మి పూర్ పాఠశాల జెడ్పీ సీఈఓ జ్యోతి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట మండలంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీపూర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగాజరుపుకున్నారు. అందమైన అలంకరణ తో సభ ప్రారంభమై పాఠశాల యొక్క చరిత్ర, విభిన్న కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు మరియు విజయాలను ప్రదర్శించే మనోహరమైన స్కిట్‌తో లక్ష్మీపూర్ పాఠశాల చిన్నారి విద్యార్థులు ఒక మధురమైన ప్రదర్శన ను ప్రదర్శించారు. విద్యార్థులు 'నడవడిక', 'మమ్మల్ని కాపాడండి',మొబైల్, బస్సు నాటికలు, పాటలు, విద్యార్థుల ఉపన్యాసం, ప్రత్యేక దుస్తుల అలంకరణతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో వారి ప్రావీణ్యాన్ని ప్రదర్శించిన భూతో, నా భవిష్యత్ అనేవిధంగా ఆహుతులను అలరించారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజల కు,ఉపాధ్యాయులకు, అతిధులకు షడ్రసోపేతమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. వార్షికోత్సవ వేడుకల లక్ష్యం, జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేయడం విద్య ఇతర సహ-కరిక్యులర్ కార్యకలాపాలలో తమ అత్యుత్తమ ప్రతిభను అందించడం ద్వారా పాఠశాలకు ప్రతిభను తెచ్చేది విద్యార్థులే అని, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు సమాజిక స్పృహ కలిగిఉండాలని జెడ్పీసిఈఓ జ్యోతి, ఈఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ.. నారాయణ పేట జిల్లాలో ఏ కార్యక్రమం అయినా లక్ష్మీపూర్‌లో ప్రారంభం అవుతుంది అని అన్నారు. సమాజం భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధికి నిదర్శనం ఈ పాఠశాల అని విద్యాశాఖ అధికారులు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయంచి క్రమశిక్షణతో చదివినట్లయితే భవిష్యత్తులో వారు ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. ఎంత చదివాం అని కాకుండా ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటారని అన్నారు. నేడు విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని ఆమార్పులకు అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో మెళుకువలు పాటించి వాటిపై పూర్తి పట్టును సాధించాలని అన్నారు. కేవలం చదువే కాకుండా సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిజి రమేష్ శెట్టి, సెక్టోరియాల్ అధికారులు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్, పీఆర్టియు నాయకులు నర్సింహా రెడ్డి, లక్ష్మారెడ్డి,రఘువీర్, జనార్దన్ ఎం ఈ ఓ. గోపాల్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సొల్మన్ రాజు, గ్రామ పెద్దలు రామ్ మోహన్, రామకృష్ణ, నర్సిములు, వెంకటరెడ్డి, డీఎస్ ఓ భానుప్రకాష్, జి ఈచ్ ఎం బాలకిష్టప్ప,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటమ్మ, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శేషంపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్

**మల్దకల్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)**

మల్దకల్ మండలపరిధిలో శేషంపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ఆదివారం సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ప్రతాప్, ఎంపీటీసీ రాజు,తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి, ఉత్తేజంతో పాటు శారీరక శ్రమకు కూడా ఉపయోగపడతాయని, అందరూ చక్కగా ఆడాలని ఆయన అన్నారు. 3 టీములు,45 మంది క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయానికి డాక్టర్ సంతోష్ కుమార్ విరాళం"

**చేర్యాల ఏప్రిల్ 07 (జనం సాక్షి) :**



చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడినటువంటి బీరప్ప దేవాలయానికి అక్షర ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్ బీరప్ప దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1లక్ష యాభై వేల రూపాయల చెక్కును ఆకునూరు గ్రామ గొల్ల కురుమ సంఘం నాయకులకు అందజేశారు. అనంతరం గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సంతోష్ కుమార్ ను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం




### పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట ఏప్రిల్ 7 (జనం సాక్షి):**

సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా ఎన్ గార్డెన్లో సదాశివపేట యందు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా పాటించే ఉపవాస దీక్షలను సోదరులందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని అందరు ప్రార్థించాలన్నారు. ఇఫ్తార్ విందులు సోదరాభావానికి ప్రత్యేకగా నిలుస్తాయని ఆయన అన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ సోదరాభవంతో మెలగాలని వారు కోరారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్ మైనార్టీ మతపెద్దలు అక్బర్ హుస్సేన్ అశ్వక్ హుస్సేన్ జలీల్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధినామ యుగాది కవి సమ్మేళనంలో మల్దకల్ గ్రామని వాసి సుంకరి బసవరాజప్ప

**మల్దకల్ ఏప్రిల్ 7 (జనం సాక్షి)**



ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలో పాలమూరు సాహితీ, లుంబిని పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ యుగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లుంబిని పాఠశాల డైరెక్టర్ శ్రీ.కె లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మల్దకల్ నివాసి సుంకరి బసవరాజప్ప ఉగాది విశిష్టతపై కవిత పఠణం చేయడం జరిగింది. ప్రముఖ వక్తలు మాట్లాడుతూ సమాజంలో మన సంస్కృతికి, సంప్రదాయనికి తెలుగు నూతన సంవత్సర యుగాది అనేది మన అభివృద్ధికి దిక్సూచి అని కవులు, కళాకారులు ఇందులో భాగస్వామ్యంతో ఇంకా సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని చేపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సంపాదకుడు శ్రీ మణి కొండ వేదకుమార్, ప్రధాన వక్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం శ్రీ డాక్టర్ ఎన్.రాఘు, ప్రముఖ న్యాయవాది శ్రీ వి.మనోహర్ రెడ్డి, ప్రముఖ కవి శ్రీ ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, కాళోజీ అవార్డు గ్రహీత శ్రీ కోట్లవేంకటేశ్వర రెడ్డి, పాలమూరు సాహితీ అధ్యక్షుడు శ్రీ భీంపల్లి శ్రీకాంత్ , కళాకారులు, కవులు రాజేష్, నందిగామ కిశోర్, భూచంద్ర, పులి జమున, రావురివనజ, కె.ఎల్.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## 17.4 లీటర్ల లిక్కర్ పట్టివేత

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



టాస్క్ ఫోర్స్ దాడుల్లో ఆదివారమక్రమంగా తరలిస్తున్న 17.4 లీటర్ల మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు నారాయణపేట ఎస్సై.వెంకటేశ్వర్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బొమ్మన్ పాడు గ్రామానికి చెందిన కాశప్ప అనే వ్యక్తి అక్రమంగా లిక్కర్ తీసుకొని నారాయణపేట నుండి బొమ్మన్ పాడు వెళుతుంటే నారాయణపేట శివారులో టాస్కోర్స్ పోలీసులు 17.4 లీటర్ల లిక్కర్ వాటి విలువ 5800/- రూపాయలు విలువ గల మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కాశప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకువెళ్లరాదని ఒకవేళ అలాంటివి తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.



## విహెచ్‌పి ఆధ్వర్యంలో ధర్మరక్షా నిధి సేకరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట పట్టణంలో దర్మరక్షా నిధి సేకరణ చేపట్టారు. పట్టణ వి ఎచ్ పి అధ్యక్షుడు నర్సింహులు ఆధ్వర్యంలో నిధి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మ రక్షణ నిధితో హిందూ ధర్మ రక్షణ ధార్మికత పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ధర్మ రక్ష నిధికి విరాళం అందించి ధర్మ రక్షణలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి ఈచ్ పి నాయకులు రఘునాథ్,మెలగిరి కాంబ్లే, శివాజీ, మురళి భట్టాడ్, ప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### సీపీఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల ఏప్రిల్ 07 (జనం సాక్షి):**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కత్తుల భాస్కర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేయాలన్నారు. అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పారని గుర్తు చేశారు. ఎంత ఆస్తి సంపాదించిన ఆరోగ్యంగా లేకపోతే సంపాదించిన ఆస్తి నిరుపయోగం అవుతుందన్నారు. అందుకే మనమందరం ఆరోగ్యంగా జీవించాలంటే సరైన ఆహారం తీసుకోవాలని, ప్రతిరోజు వ్యాయామం చేయాలని ఆయన సూచించారు.



## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**చిలప్ చేడ్ ఏప్రిల్ (జనం సాక్షి):**

మండలంలోని బండపోతుగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పారం ప్రకాష్. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఒక వర్గానికి అంటే మాల మాదిగ వర్గానికి చెందిన వ్యక్తిగానే చూస్తున్నారని అంబేద్కర్ అంటే జాతికి గాని ఒక కులానికి గాని సంబంధించిన వ్యక్తి కాదని అంబేద్కర్ అంటే ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని ఒక వ్యక్తి కాదని దేశానికి ఒక దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు దప్పు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల పోచయ్య, గ్రామ మాజీ సర్పంచ్ ఇస్తారి, ఎంపిటిసి మల్లమ్మ సంఘ గౌడ్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాష్ సంజీవ్, ప్రకాష్, మల్లేశం, శ్రీశైలం, సాయి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఇష్టారాజ్యంగా ఇసుక మాఫియా

**మొదటి పేజీ తరువాయి..**

ఇసుక మాఫియాకు అన్ని రకాల అడ్డదారులు తెలుస్తుండటమే దీనికి కారణం మరుచోట్ల అడ్డదారిన అక్రమార్కులు ఇసుకను తోడిస్తున్నారు మాఫియాకు పెద్దల, రాజకీయ, అండదండాలు ఉండటంతో వారి ఆడింది ఆట పాడింది పాటగా ఉన్నట్టుంది అంటూ ప్రజలే వాపోయారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోరా..? అంటున్నారు.ఇట్టి విషయాన్ని బయటకు పొక్కకుండా లోగుట్టు రహస్యంగా అక్రమంగా ఇస్తాను రవాణా చేస్తున్నారని అంటున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సమయంలో తనిఖీలకని వెళ్లిన పోలీసులను వేడుకుంటూ వారికి కమిషన్లు ఇస్తున్నామని అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు చెపుతున్నారు. అదేవిధంగా ఇసుకాసురులకు టై రోడ్డు నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారాన్ని తెలుసుకొని మోకాపైకి వెళ్లే సమయంలో కొందరు వ్యక్తులు టైరోడ్డు దగ్గర ట్రాక్టర్ యజమానులు హోటల్లో కూర్చుని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుకాసురులకు సమాచారం అందిస్తున్నారని దాంతో అప్పటికప్పుడే వారు అక్కడి నుండి పరారవుతున్నారు.దీంతో గ్రామ ప్రజలు, భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుచేత ఇష్టారాజ్యంగా ఇసుకను దోచుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూగర్భ జలాలను అడుగంటకుండా చూడాలని పోలీసులను సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

# నిస్వార్థ రాజకీయ నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- తమ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి లేదు
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్, ఏప్రిల్ 7 (జనం సాక్షి)**

నిస్వార్థ రాజకీయ నాయకులు, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే మనిషి తమ నాయకుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, 100 ఎకరాల పొలాన్ని దున్ని పంటలు పండించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వ్యవసాయంపై అవగాహన లేదా, ఎమ్మెల్యే పదవి పోయిన మూడు నెలలకే అవగాహన రహిత్యముతో అసహనం కోల్పోయి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తమ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత రామ్మోహన్ రెడ్డికి లేదని స్థానిక విలేకరుల సమావేశంలో రామ్మోహన్ రెడ్డి మాటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పట్ల చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ కుమార్, కట్టా సురేష్ గుప్తా, ఆనంద్ గౌడ్, చెన్నయ్య సాగర్, రాజప్ప గౌడలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల చేతికి వచ్చిన పంటలు ఎండిపోయినవి రైతులకు సరైన సమయంలో నీళ్లు ఇవ్వకపోవడం వల్ల రైతులు పంట నష్టపోయారు. శాసనసభ్యుల వారికి అవగాహన లేకపోవడం వలనే పంటలు ఎండిపోయాయి, అని మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేయడం పట్ల మాజీ శాసనసభ్యులు విచక్షణ కోల్పోయి మాట్లాడడం సరైనది కాదన్నారు. శాసనసభ్యులకు అవగాహన లేదు అనడంలో వారి మాటల్లోనే అర్థం లేదు, స్థానిక సంస్థల సభ్యుడు స్థాయి నుండి నేడు శాసనసభ సభ్యుడి స్థాయి వరకు అనేక అంశాల మీద పూర్తి అవగాహన ఉన్నటువంటి వ్యక్తి ఎమ్మెల్యే శ్రీహరి. 18 సంవత్సరాల నుండి మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందనడంలో అందులో మాజీ ఎమ్మెల్యే పాత్ర ఎంతో ఉన్నది. అటు సాగునీటి ప్రాజెక్టుల అంశాల మీద అయితే నేమి, విద్యుత్ అంశాల మీద అయితేనేమి, రోడ్లు డ్రైనేజీలు అంశాల మీద, సాగునీరు అంశాల మీద, మరి ముఖ్యంగా ప్రజల సమస్యలపై అవగాహన లేకపోవడం మాజీ శాసనసభ్యుల వారి పనితీరుకు నిదర్శనం అన్నారు. అందుకే ప్రజలు 18 సంవత్సరాలు అవగాహన లేకపోయినటువంటి మాజీ ఎమ్మెల్యేని పక్కకు పెట్టి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మీద అవగాహన ఉన్న శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారన్నారు. తన పదవి కాలం ఉన్నంతవరకు ఏనాడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. మరోసారి ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించారని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న నాయకులు కృష్ణ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ, మక్తల్ మండలం అధ్యక్షులు గణేష్ కుమార్, మాగనూరు మండలం అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, కట్ట సురేష్ కుమార్ గుప్తా (మాజీ ఉపసర్పంచ్) జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ టౌన్ అధ్యక్షులు ఏ. రవికుమార్, సాయి ఫైనాన్స్ శీను, అబ్దుల్ రెహమాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు జి .రవికుమార్, కల్లూరి గోవర్ధన్ , తాళం కిరి రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన భూత్పూర్ మాజీ సర్పంచ్

**మక్తల్, ఏప్రిల్7(జనంసాక్షి)**

మక్తల్ మండలంలోని భోత్పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కురువ హనుమంతు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ఆధ్వర్యంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్ లో జరిగిన బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం సందర్భంగా ఆయనతో పాటు ఆ గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి సహా దాదాపు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికీ డీకే అరుణ కమలం కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్ కురువ హనుమంతు మాట్లాడుతూ బీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన భూత్పూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వల్ల గ్రామం ముంపు గ్రామంగా గుర్తించబడిందన్నారు. పునరావాస కేంద్రం ఇతర సమస్యల పరిష్కారం కోసమే తాము బిఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరినప్పటికీ మాజీ ఎమ్మెల్యే పునరావాస సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు .బిజెపి నాయకత్వంలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో డీకే అరుణమ్మకు మద్దతుగా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసేందుకు బిజెపిలో చేరడం జరిగింది అన్నారు .పార్లమెంట్ ఎన్నికల్లో అరుణమ్మ గెలుపు మీ అందరి గెలుపుగా భావించి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా డీకే అరుణ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, నాగరావు నామాజీ, నాయకులు పగుడాకుల శ్రీనివాసులు, చిట్యాల లక్ష్మణ్, బి .రాజశేఖర్ రెడ్డి, జి. బలరామిరెడ్డి,ఎం. భాస్కర్, బాల్చేడ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## సంచార జాతుల వృద్ధులకు రెడ్ క్రాస్ వైద్య సేవలు

**మొదటి పేజీ తరువాయి..**

ఈ క్యాంపులో వృద్దులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంచార జాతుల వారందరికీ మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆనంతరం సంచార జాతుల వృద్దులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడం తో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ శ్రీధర్, జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, అనురాధ, వాలంటీర్ మేఘ వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి చెక్ పోస్ట్ దగ్గర రెండు లక్షల 80 వేల రూపాయలు సీజ్ చేసిన,, ఎస్సై నందికర్

**వీపనగండ్ల, ఏప్రిల్ 7 (జనం సాక్షి).**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కోడ్ భాగంగా వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ చెక్ పోస్ట్ వద్ద కర్నూలుకు చెందిన బట్టల వ్యాపారస్తులు మార్వాడి సంజయ్ తన ఏపీ 37 సిపి, 3159, గల కారులో 2 లక్షల 80 వేల రూపాయలు నగదును తీసుకు వెళుతుండగా గోవర్ధన్‌కి చెక్ పోస్ట్ దగ్గర ఎస్సై నందికర్ బృందం తనిఖీలు చేయగా ఈ నగదు ఉన్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నందికర్ మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో కోడ్ ను దృష్టిలో పెట్టుకొని 50 వేల రూపాయల కన్నా మించి ఉన్నట్లయితే నగదును సీజ్ చేస్తామని ఎస్సై నందికర్ తెలిపారు.

# మార్కెట్ కమిటీలు నిరమించి రైతులకు న్యాయం చేయాలి

## రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎంబి.బాలకృష్ణ

**మక్తల్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం తక్షణమే మార్కెట్ కమిటీ పాలకవర్గాలను నియమించాలని రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎంబి.బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మక్తల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేసంగి పంటలు వరి, మొక్క జొన్న, వేరుసెనగ, జొన్న, రాగులు మొదలగు పంటలు కోతకు వచ్చాయని అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్లు అయి పోయి మూడునెలలు గడిచాయి ఆగమేఘాల మీద 35 కార్పొరేషన్ చేర్మెన్లను నియమించిన ప్రభుత్వం



రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఎందుకు నియ మించ లేదని ఆయన ప్రశ్నించారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం లేకపోతే మార్కెట్ యార్డులో రైతులకు న్యాయం ఏవిధంగా జరుగుతుందని అన్నారు. తక్షణమే మార్కెట్ కమిటీ పాలకవర్గాలను నియ మించండి, అదేవిధంగా తక్షణమే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సరిపడా గోనె సంచులు అందుబాటులో ఉంచి రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొని నష్టపోతారని ఏ పరిస్థితుల్లో నైనా అకాల వర్షాలు పడే అవకాశం వున్నందున ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల కు నష్ట కష్టాలు కలుగ కుండా చూడాలని తక్షణమే మార్కెట్ కమిటీలు నియ మించాలని ఎంబి.బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# సీతారాముల కళ్యాణానికి విగ్రహాల అందజేత

## దాదాపు లక్ష రూపాయలతో పంచలోహ విగ్రహాల విరాళం

**మఖ్తల్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని చక్కెర ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కళ్యాణం కోసం పంచలోహ విగ్రహాలను పట్టణానికి చెందిన మామిళ్ల సుజాత టీచర్, ఆశన్న దంపతులు అందజేశారు. దాదాపు లక్ష రూపాయల ఖర్చుతో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామిల పంచలోహ విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయానికి అందజేశారు. అర్చకులు విద్వాన్ రాఘవేంద్రాచార్య, వంశీకృష్ణ జోషి, శేషగిరి ఆధ్వర్యంలో విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. ఆ తర్వాత ప్రాయశ్చిత్త హెూమం, మంగళ హారతి, ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు మాట్లాడుతూ... ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే కళ్యాణం కోసం సీతారాముల విగ్రహాలను అడిగిన వెంటనే చేయించి, ఆలయానికి అందించిన మామిళ్ల సుజాత టీచర్ ఆశన్న, కుటుంబ సభ్యులు సుధీర్ కుమార్, పృథ్వీరాజ్, భారత్ రఘు లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథ్, సభ్యులు శ్రీనివాస్, రాకేశ్, వీరేశ్, హీరాలాల్, భట్టి మహదేవ్, అంజన్ ప్రసాద్, శ్రీధర్ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభను

# విజయవంతం చేయాలి

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు కల్లూరు సంజీవ

**చిలప్ చేడ్ ఏప్రిల్ (జనం సాక్షి):**

భారత రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి. జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సం జీవ అన్నారు విలేకరులతో ఆయన మాట్లాడు తూ జాతీయ మాల మహానాడు అధ్యక్షులు అద్ద ంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వ ర్యంలో నిర్వహించే భారత రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథులుగా కోదండ రామిరెడ్డి హరగోపాల్ హాజరుకానున్నా రు. ఈ సందర్భంగా చిలప్ చేడ్ మండలం నుండి మాల మహానాడు మండల కమిటీ ఆధ్వ ర్యంలో భారీగా జన సమీకరణతో బోడుప్పల్ బొమ్మకు ఫంక్షన్ హాల్లో నిర్వహించే భారత రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షులు బేగరి బాల్ రాజ్, మెదక్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు దడిగ నరేష్, దుబాష్ సంజీవ, యాదగిరి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చిన్నశంకరంపేటఏప్రిల్ 7 (జనం సాక్షి)**



చిన్న, శంకరంపేట మండలంలోని మడూరు సొసైటీ కింద గజగట్ల పల్లి శాలిపేట టీ. మాందాపూర్, ఎస్. కొండాపూర్ ,మిర్జాపల్లి, ఖాజాపూర్, తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సొసైటీ సీఈవో బొమ్మర బోయిన కృష్ణ రవితేజ కిషన్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బొమ్మర బోయిన కృష్ణ, గిర్కల యాదగిరి,మధు అస్లాం శామయ్య బండారు సత్తయ్య మహేష్ ఎల్లం రవి రాజు వెంకటయ్య సురేష్ గౌడ్ లచ్చుల్ రవితేజ, కిషన్, నరేష్, గౌడ్, సిసి, యశోద, గ్రామ సంఘం కమిటీ మెంబర్స్ మాజీ సర్పంచ్ ఉల్లి నక్క నరసయ్య, కె వెంకట్, పద్మ, మాజీ ఉప సర్పంచ్ శేఖర్, నరేష్, బిక్షపతి, వెంకటయ్య, మల్లేశం పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**సదాశివపేట ఏప్రిల్ 7 (జనం సాక్షి):**

నిరుద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల పరిధిలోని అంకేనపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిరుద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పి.రవీందర్, ఉపాధ్యక్షుడిగా భగవాన్ రావు,ప్రధాన కార్యదర్శిగా గొల్ల రాములు,వర్కింగ్ ప్రసిడెంట్ గా శివరాజ్ పాటిల్, సంయుక్త కార్యదర్శిగా పి మల్లేశం, కోశాధికారిగా శివప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గురు పాదం సభ్యులుగా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో బి శ్రీశైలం ఆర్ రాజు పి మల్లేశం ఎం మోహన్ పి రంజిత్ రెడ్డి జి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ప్రవేట్ రంగంలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే వచ్చేలా కృషి చేస్తామన్నారు.స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా,స్థానికేతరులకు ఉద్యోగాలు ఇస్తూ, స్థానికులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. జిల్లాలో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసిన స్థానికులకు ఉద్యోగాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి స్థానిక యువకులకు నైపుణ్యం పెంపొందించి తగు పరిశ్రమంలో ఉపాధి కల్పించాలని నిరుద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవీందర్ తెలియచేశారు.

## ముస్లిం మహిళలకు రంజాన్ సరుకుల పంపిణీ

**సదాశివపేట ఏప్రిల్ 7 (జనం సాక్షి):**



రంజాన్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ గారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి రంజాన్ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు . శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి నిరంతరంగా పేద వాళ్ళందరికీ ఈ సరుకులు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని వారందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన చింత గోపాల్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ అక్బర్, టౌన్ ప్రెసిడెంట్ కామిల్, కౌన్సిలర్లు మోబిన్,నసీర్, శ్రీశైలం, వీరేశం, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వర ఆరక్షిత బాలురకు సంప్రదాయ దుస్తుల పంపిణీ

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 07(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్‌లోని జ్ఞాన సరస్వతి దేవలయ ప్రాంగణంలోని జ్ఞానేశ్వర అరక్షిత బాలుర ఆశ్రమంలో ఆదివారం నాడు కంచర్ల విక్రాంత్ ఆనంద్ పుట్టినరోజు వేడుక జరిగింది. ఉగాది పర్వదినం సందర్భంగా అరక్షిత బాలలకు సాంప్రదాయ దుస్తులను జ్ఞాన వికాస భారతి సంస్థ ఆధ్వర్యంలో అచ్చంపేటకు చెందిన కంచర్ల ఆనంద్, విక్రంత్ లు 15మంది అనాథ బాలలకు సంప్రదాయ దుస్తుల పంపిణీ చేశారు. అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, తెలుగు పండుగలను సాంప్రదాయ దుస్తులలో చేసుకోవడం ప్రారంభించాలని సూచించారు. జన్మదిన,వివాహ వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుపుకోవాలని,అరక్షితలకు సామాజిక సేవ దృక్పథంతో కంచర్ల ఆనంద్ సేవను కొనియాడారు. ఈకార్యక్రమంలో జ్ఞాన వికాస భారతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి,అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సోమ ప్రగతి గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధారాణి, ప్రచార కార్యదర్శి సురేందర్ జ్ఞానేశ్వర్ ఆశ్రమ ట్రస్టు కన్వీనర్ ఆకారపు విశ్వనాథం,ఆశ్రమ నిర్వాహకులు దొడ్ల నారాయణరెడ్డి, జ్ఞాన వికాస భారతి సభ్యులు, ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు

**మక్తల్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మక్తల్ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన జక్లేర్, గుడిగండ్ల గ్రామాలలో ఆదివారం సాయంత్రం కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై2 ఆచారి మాట్లాడుతూ పార్లమెంటు లోక్‌సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.